**ప్రకాశం జిల్లా** **తేది:21.10.2022**

**ప్రకాశం జిల్లాలో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహణ**

**పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన జిల్లా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు**

**పోలీస్ అమరవీరులను స్ఫూర్తిగా యువత యూనిఫాం సర్వీస్ ద్వారా ప్రజాసేవకై ముందుకు రావాలని పిలుపునిచ్చిన ప్రకాశం జిల్లా కలెక్టర్ గారు**

**దేశ భద్రత, ప్రజా రక్షణకై పోలీసుల సేవలు, త్యాగాలు చిరస్మరణీయం.. నిత్య స్ఫూర్తిదాయకం: ప్రకాశం జిల్లా ఎస్పీ గారు**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలోని పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద ZP చైర్మన్ శ్రీమతి బుచేపల్లి వెంకాయమ్మ గారు, జిల్లా కలెక్టర్ శ్రీ ఏ.యస్.దినేష్ కుమార్ IAS గారు, జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపియస్ గారు, ఒంగోలు మేయర్ శ్రీమతి గంగాడ సుజాత మరియు పోలీసు అధికారులు ఘనంగా నివాళులు అర్పించి పుష్పాంజలి ఘటించారు. పేరడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ మన దేశ భద్రత కాపాడుటకు ముఖ్యంగా మూడు రకాల బలగాలు ఉన్నాయని 1. దేశ సరిహద్దుల్లో బాహ్యశక్తుల నుండి దేశాన్ని కాపాడడానికి ఆర్మీ, 2. దేశ అంతర్గత భద్రత కొరకు పారా మిలిటరీ బలగాలు, 3. స్థానిక స్థాయిలో శాంతిభద్రతలు పరిరక్షణ కొరకు రాష్ట్ర పోలీస్ ఫోర్స్ ఉందని అన్నారు. ఈ రోజు దేశ రక్షణలో మొదటి శ్రేణిగా విధులు నిర్వర్తించి, తమ విలువైన ప్రాణాలను అర్పించిన పోలీసు బలగాల్లోని ధైర్యవంతుల గాథలను పంచుకోవడానికి ఇది సరైన సందర్భమని అన్నారు. ఖాకీలు అంటే పౌరుల ప్రాథమిక ఉనికికి ముప్పు ఉన్నప్పుడు వారికీ మేము ఉన్నామని భద్రత మరియు విశ్వాసం కల్పిస్తూ చట్టాల్ని అమలు చేయాల్సిన బాధ్యత మోసేవారని, ఆపదలో ఉన్న పౌరుల పట్ల తక్షణమే స్పందస్తు కాపాడేవారని కొనియాడారు. ఈ ఆధునిక కాలంలో పోలీసులు ఫోరెన్సిక్ పరిశోధనలలో వివిధ చిక్కులను ఛేదించడంలో బాగా గుర్తింపు పొందారని, తీవ్రమైన నేరాలను గుర్తించడానికి మరియు అరికట్టడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వినూత్నమైన మార్గాన్ని చూపుతున్నారని, కోవిడ్ మహమ్మారి సమయంలో కూడా మన కోసం పోలీసులు నిస్వార్థముగా అందించిన సేవలు కారణంగా మనం ఈ రోజు

సజీవంగా ఉండి వారిని స్మరించుకుంటున్నామన్నారు. నేడు గ్రామా సచివాలయాల రాకతో మహిళా భద్రత బాలికా సంరక్షణ మరియు పర్యవేక్షణను అమలు చేయడంలో మహిళా పోలీసులు కీలక పాత్ర పోషించడం ద్వారా పోలీసింగ్ విధానం గ్రామీణ స్థాయికి చేరుకుందని పేర్కొన్నారు. 1959లో ఈస్టర్ లడఖ్‌లో చైనాతో జరిగిన ఘర్షణలో దేశం కోసం ప్రాణాలర్పించిన ధైర్యవంతులందరినీ, మన కోసం పోరాడుతున్న ప్రతి పోలీసును స్మరించుకుంటూ వారిని ప్రేరణగా తీసుకొని ప్రజలు, యువత యూనిఫాం సర్వీస్ ద్వారా ప్రజాసేవకై అంకితమై తమ వంతు పాత్ర పోషించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ 1959వ సంవత్సరం, అక్టోబర్ 21వ తేదీన దేశ భద్రత కోసం పదిమంది సీఆర్‌పీఎఫ్ జవాన్‌లు భారత్, చైనా సరిహద్దుల్లో ఉన్న లడక్ ఆక్సాయ్‌చిన్ వద్ద విధులల్లో ఉండగా భారీ సంఖ్యలో చైనా సైనికులు భారత్ సరిహద్దుల్లోకి చొరబడి ఒక్కసారిగా మన జవాన్‌లపై విరుచుకుపడ్డారని, సంఖ్యాబలం తక్కువుగా ఉన్నప్పటికీ భారత జవాన్‌లు ఆత్మస్థైర్యంతో చైనా సైనికులను ఎదురిస్తూ, చివరి రక్తం బొట్టు వరకు పోరాడి దేశం కోసం అసువులు బాశారని, ఈ ఘటన గుర్తుగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ మనం ప్రతి ఏటా అక్టోబర్ 21ని పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని, అంతేకాకుండా పోలీసులు ప్రతిరోజు చేసే త్యాగాలను మననం చేసుకునే రోజు అని అన్నారు. పోలీస్ సిబ్బందే కాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా శాంతిభద్రతల పరిరక్షణ, సామాజిక భద్రతలో తమ వంతు పాత్ర ఉందని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలోనే గాక అసాంఘిక శక్తులతో పోరాడుతూ ప్రతీ ఏడాది అనేకమంది అసువులు బాసారని, ఈ సంవత్సరం దేశం మొత్తము మీద 264 మంది తమ ప్రాణాలను కోల్పోయారని, ఏపీలో 08 మంది పోలీసులు చనిపోయారని తెలిపారు. ప్రకాశం జిల్లా పోలీసు శాఖలో కరోనా సమయంలో ప్రజా సేవలో భాగంగా రాత్రింబవళ్ళు విధులు నిర్వహిస్తూ కరోనా వైరస్ సోకి 11 మంది పోలీస్ సిబ్బంది చనిపోయినారని తెలియచేసారు.

గతంలో ప్రకాశం జిల్లాకు చెందిన పోలీసు అమరవీరులు: 1.కీర్తిశేషులు శ్రీ అద్దంకి సాల్మన్ కేరీ వెస్లీ ఐ.పి.ఎస్., గారు 2.కీర్తిశేషులు శ్రీ లేళ్ళ శంకర్ జూనియర్ కమాండర్, గ్రేహౌండ్స్ 3.కీర్తిశేషులు శ్రీ మోటా ఆంజనేయులు జూనియర్ కమాండర్, గ్రేహౌండ్స్ 4.కీర్తిశేషులు కె.వి ప్రశాంతరావు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 5.కీర్తిశేషులు శ్రీ చప్పిడి వెంకట రత్నం ఆర్మడ్ రిజర్వు కానిస్టేబుల్ 6.కీర్తిశేషులు శ్రీ ఎస్ కె మహమ్మద్ రఫీ కానిస్టేబుల్ ల త్యాగాలను ఎస్పీ గారు కొనియాడారు.

పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీసు ఆధ్వర్యంలో వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని, వాటిలో భాగంగా, పోలీసులు ఉపయోగించే ఆయుధాలు వాటి యొక్క ఉపయోగాలను గురించి ఓపెన్ హౌస్ నిర్వహిస్తున్నామని, మెడికల్ క్యాంపు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు, విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలను నిర్వహించి బహుమతులు అందిస్తామని, పోలీసు విధులు, త్యాగాలు గురించి ప్రజలకు వివరిస్తామని జిల్లా ఎస్పీ గారు తెలియపర్చినారు.

ఈ సంవత్సరం దేశ వ్యాప్తముగా  ప్రాణాలను కోల్పోయిన 264 మంది పోలీస్ బలగాల సిబ్బంది యొక్క పేర్లులను అడిషనల్ ఎస్పి అడ్మిన్ శ్రీ.నాగేశ్వర రావు గారు ఈ కార్యక్రమములో చదివి విన్పించి శ్రద్ధాంజలి ఘటించినారు.

మరణించిన పోలీస్ కుటుంబాలకు ప్రభుత్వం, పోలీసు శాఖల ఆర్థిక చేయూత

ప్రకాశం జిల్లాకు చెందిన  పోలీసు అమరవీరులు యొక్క కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్ గారు జ్ఞాపికలను అందచేసినారు. అలాగే జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తూ దురదృష్టవశాత్తూ మరణించిన CH.రవి, కె.మోహన్ రావు, యం.చంద్ర శేఖర్ రాజు మరియు డిపిఓ సిబ్బంది ch. రాజు యొక్క కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల కార్పస్ ఫండ్  చెక్కులను కలెక్టర్ గారి చేతుల మీదగా అందచేసినారు.

అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు పోలీస్ అమర వీరుల ర్యాలీలో  జిల్లా కలెక్టర్ గారు, ఎస్పీ గారు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.  పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి ఆర్.టి.సి బస్టాండ్ వరకు నిర్వహించిన ఈ  ర్యాలీలో పోలీసులు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేసినారు.

ఈ కార్యక్రమంలో ASP (అడ్మిన్)కె. నాగేశ్వరరావు, ASP (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, SEB ASP యన్.సూర్యచంద్ర రావు, AR ASP అశోక్ బాబు గారు,  DSB DSP బి.మరియాదాసు, సబ్ డివిజన్ల డిఎస్పీలు  యు.నాగరాజు, కిషోర్ కుమార్, డీటీసి డిఎస్పీ రామకృష్ణ, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ మల్లికార్జున రావు, AR  డిఎస్పీ రాఘవేంద్రరావు, సిఐలు, ఆర్ఐలు, అమర వీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీస్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.


అమర్
జవాన్




అమర్
జవాన్
AMAR
JAWAN


అమర్
జవాన్


అమర్
జవాన్


అమర్
జవాన్












అమర్
జవాన్




2022

